ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఖరారు చేస్తూ చట్టబద్ధతను కల్పించే ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది.

2. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

3. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కొట్టి వేసింది.

4. దక్షిణ మధ్య రైల్వే గత ఏడాది రికార్డు స్థాయిలో 13 వేల 26 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుందని సంస్థ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు.

**RS-AP:**

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఖరారు చేస్తూ చట్టబద్ధతను కల్పించే ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టగా ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. వైఎస్సార్సీపీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినప్పటికీ ఈ బిల్లు మూజువాణి పద్ధతి ద్వారా ఆమోదించబడింది. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఈ సందర్భంగా

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు తెలిపారు. చర్చలో పాల్గొన్న 11 పార్టీలలో 10 పార్టీలు ఈ బిల్లుకు మద్దతు పలికాయి. ఇప్పటికే లోక్ సభ లో ఆమోదం పొందిన బిల్లు అధికారికంగా చట్టంగా మారేందుకు రాష్ట్రపతి ఆమోదం పొందవలసి ఉంది.

**NSD**

**PRAGATHI:**

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ… పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే ఉద్దేశంతో “ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా” పథకాన్ని కూడా త్వరలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. నేరెళ్ల గ్రామంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు.

**PTC, JGL**

**MAHABUBABAD:**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ లోని పద్మశాలీ కమ్యూనిటీ హాల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య సేవల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ… ప్రజలు అందుబాటులో ఉన్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

**PTC, MBBD**

**RAJANNA SIRICILLA:**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1303 ఇండ్లు పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 260 గ్రామ, వార్డు సభలు నిర్వహించామని చెప్పారు.

**BYTE ... KARIMA AGARWAL**

**PTC, RS**

**JANGOAN:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చెయ్యాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు తరిగొప్పుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ కు వివరించారు.

**PTC, JGN**

**NGT:**

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణకు ఊరట లభించింది. ఈ ప్రాజెక్టును సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కొట్టి వేసింది. గాంధీ సరోవర్ కార్యక్రమం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్ల వచ్చని, నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని పిటిషనర్ తన పిర్యాధులో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను నిరూపించడానికి పిటిషనర్ ఎటువంటి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.

**DESK**

**SCR REPORT 2025-26:**

దక్షిణ మధ్య రైల్వే గత ఏడాది రికార్డు స్థాయిలో 13 వేల 26 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుందని సంస్థ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. ఈరోజు

సికింద్రాబాద్ లోని రైల్ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత ఆర్థిక సంవత్సరంలో 11 వేల 12 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది 200 కోట్ల పైచిలుకు ఆదాయం అదనంగా వచ్చిందని చెప్పారు. సరుకు రవాణా ద్వారా 13 వేల 488 కోట్ల ఆదాయం వచ్చిందని, అది రైల్వే చరిత్రలోనే అత్యధికమని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రయాణికుల ద్వారా సుమారు 6 వేల 235 కోట్ల ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో రాగా, గత ఏడాది 5 వేల 742 కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సుమారు 286 మిలియన్ల ప్రయాణికులు రైళ్లలో ప్రయాణం చేశారని, గత ఏడాది తో పోలిస్తే 22 మిలియన్ లు అధికంగా ప్రయాణం చేసినట్లు వివరించారు. సుమారు 200 కిలో మీటర్ల మేరకు కొత్త రైల్వే లైన్ లు వేశామని. 80 కిలో మీటర్లు ట్రిపుల్ లైన్స్ వేశామని, 100 శాతం విద్యుదీకరణ జరిగిందని అన్నారు. RPF, GPF ద్వారా రైల్వే లోని క్రైమ్ శాతం చాలా వరకు తగ్గించామని అన్నారు. కవచ్ కింద అత్యాధునిక సిగ్నల్ వ్యవస్థ 446 కిలో మీటర్ల మేరకు పూర్తి చేశామని చెప్పారు.

**GM byte**

దేశంలోనే అత్యధికంగ ఈ యేడాది 650 కోట్లు ఆదాయం వచ్చిందని జనరల్ మేనేజర్ వివరించారు. ఈ సమావేశంలో DGM కిరణ్ కుమార్, AGM సత్య ప్రకాష్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

**MSM**

**దామోదర్ రాజనర్సింహ**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా, అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తూ...

**బైట్ ... దామోదర్ రాజనర్సింహ**

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు.

పిటిసి, సంగారెడ్డి

**KISHAN:**

15వ ఆర్థిక కమిషన్ కింద 2025-26 సంవత్సరానికి గాను తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు మొదటి విడతగా 619 కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో పారిశుధ్యం, తాగునీరు, రోడ్ల నిర్మాణం వంటి అత్యవసర సేవల కోసం 371 కోట్లు, స్థానిక అభివృద్ధి అవసరాల నిమిత్తం 247 కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**DESK**

**JUPALLY:**

కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందుగానే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. మొక్కజొన్నకు క్వింటాలుకు 2,400 రూపాయల కనీస మద్దతు ధర కల్పిస్తూ రైతులకు తక్షణమే చెల్లింపులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**DESK**

**రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి...**

గత ఆర్థిక సంవత్సరంలో నాగార్జున సాగర్ లో రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి చేసినట్లు జెన్కో సీఈ మంగేష్ కుమార్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి విద్యుదుత్పత్తి లక్ష్యం 1,450 మిలియన్ యూనిట్లు కాగా 2025 సెప్టెంబరు 30 నాటికి లక్ష్యం చేరుకున్నామన్నారు.

పిటిసి, నల్గొండ

**TEMPLE:**
పోతంగల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ MLA పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**PTC, KMR**

**PAPANNA GOUD:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ప్రజలందరూ ముందుకెళ్లాలని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, అన్యాయాన్ని ఎదురించేందుకు పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

**PTC, NZB**



**karmayogi**: Prime Minister Narendra Modi today emphasised that India's rapidly changing aspirations demand a governance model that is not only efficient but also deeply citizen-centric. He said this in a video message while addressing the Karmayogi Sadhana Sapta 2026. He said that governance today is guided by the mantra 'Nagrik Devo Bhava', with a clear focus on making public service more capable, sensitive, and citizen-centric. Modi noted that the Capacity Building Commission and Mission Karmayogi are key to creating a modern, dedicated, and responsive workforce aligned with the aspirations of every Indian. He added that a developed India will be built not just on infrastructure and technology, but on a skilled and committed human resource. Mr Modi said that every Indian citizen today carries aspirations, and it is the responsibility of the government to ensure that governance becomes a facilitator of those dreams. NSD 12